# జనసేనానిపవన్ పట్టుదలే మనకు ఆదర్శం : ఎమ్మెల్యే బత్తుల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకను సీతానగరం మండలం, రఘుదేవపురం జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బత్తుల భారీ కేక్ ను కట్ చేసి జనసేన అధినేతకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, రాజకీయాలలో తనదైన ముద్ర వేయించుకున్న మన జనసేనాని జన్మదిన వేడుకలు ఊరూరా ఘనంగా జరుపుకోవడం, అందులో కొన్నింట్లో నేను కూడా పాల్గొనడం నా అదృష్టమని తెలిపారు. మన అధినేత పవన్ కల్యాణ్ ధైర్యం, పట్టుదల, పోరాట పటిమ మనందరిలోనూ ఉంటే మనల్ని ఎవరూ ఆపలేరని ఈ సందర్భంగా తెలియజేసారు. ఇలాంటి గొప్ప నాయకునికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆయుష్షును ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ వేడుకలలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలి : డీఎస్పీ మురళీమోహన్




**రావులపాలెం , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా మంచి ప్రవర్తనతో విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్, ఈగల్ ఇన్స్పెక్టర్ పి.వి. సూర్య మోహనరావు సూచించారు. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పోలీసులు విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీమోహన్ తదితరులు మాట్లాడుతూ ఐ.జి ఆకే రవి కృష్ణ, ఈగల్ ఎస్పీ కే.నగేష్ బాబు ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నష్టాలను వివరిస్తూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయన్నారు. మాదక ద్రవ్యాల వల్ల ఎన్నో దుష్పరిణామాలు ఉంటాయని, శారీరక, మానసికంగా అనారోగ్యానికి గురవుతారని అన్నారు. కావున వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేసారు. అలాగే ఎన్.డి.పి.ఎస్ చట్టాలను గురించి వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, నిల్వ ఉంచడం వంటి నేరాలకు పాల్పడితే వారి జీవితం నాశనమవుతుందని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని కోరారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి కూడా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి.నరేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు జి.వి. వెంకటరమణ, గంగావతి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో బిజెపి నాయకులు పై పోలీసులు లాఠీ ఛార్జీ..జిల్లా ఎస్పీ ను కలిసిన బిజెపి నేతలు



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై చర్యలు తీసుకోవాలని సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బీక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. టౌన్ హాల్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వైపు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు వస్తున్న బిజెపి కార్యకర్తల ను పోలీసులు బారికేడ్ల తో నిలువరించే ప్రయత్నం చేశారు. శాంతియుత ర్యాలీ చేస్తున్న బిజెపి కార్యకర్తలపై పోలీసులు అమానుషంగా లాఠీ ఛార్జీ చేయడం తో కార్యకర్తలకు దెబ్బలు తగిలి స్పృహ తప్పి పడిపోయారని, చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కాకినాడ జిల్లా మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నాని మీడియాకు తెలిపారు. జిల్లా ఎస్పీ ను కలిసిన బిజెపి నాయకులు. సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకుల పై జరిగిన లాఠీచార్జి కు నిరసన గా జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన బిజెపి నేతలతో కలిసి జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. శాంతియుత ర్యాలీపై పోలీసులు చేసిన లాటి చార్జి అమానుషమని పోలీసులు పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విచారణ చేపట్టి పరిస్థితిని సమీక్షించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో పైడా భావన ప్రసాద్, తుమ్మల పద్మజ, యార్లగడ్డ రామ్ కుమార్, చోడిశెట్టి రమేష్ బాబు, సాహితీవర్మ, మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు, ముసలిగంటి సురేష్, చెక్కరమేష్, విశ్వనాథ్ పల్లి శ్రీనివాసరాజు,ఏడిది కృష్ణ, జ్యోతుల రాజేష్, కుండల సాయి, గౌతు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో మార్పు రావడం అభినందనీయం

## డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సీఐ భీమరాజు




**అంబాజీపేట , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** అభిమానించే నాయకుడి ఆశయాలకు,ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకునే వారే నిజమైన అభిమానులు అవుతారని, నేటి యువత ఆ దిశగా నడుచుకోవడం అభినందనీయమని పి. గన్నవరం సిఐ ఆర్.భీమరాజు అన్నారు. జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కొర్లపాటివారిపాలెం కాపు యువత ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ నిలువెత్తు కటౌట్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా సిఐ భీమరాజు మాట్లాడుతూ అభిమాన నాయకులు,సినీ నటుల పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు మోటార్ సైకిల్ సైలెన్సర్లను తీసి పెద్ద ఎత్తున శబ్దంతో రేష్ డ్రైవింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారన్నారు. వాటి వల్ల ప్రజలతో పాటు పోలీసులకు ఇబ్బందులు ఏర్పడేవన్నారు. పోలీస్ సిబ్బంది ముందుగా యువతకు అవగాహన కల్పించి 'ఉత్సాహం విచారం కాకూడదు ' అని సూచించడం జరిగిందన్నారు. పోలీస్ సూచనలు పాటించిన యువత సేవా మార్గంను ఎంచుకోవడం అభినందనీయమన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బీదలకు, పేదలకు వస్త్రదానం అన్నదానం చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆహ్వానించతగినదన్నారు. ఈ కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన కొర్లపాటివారిపాలెం కాపు యువతను ఆయన అభినందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పి. గన్నవరం సర్కిల్ పోలీస్ సిబ్బంది తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నామని సీఐ భీమరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవణం విజయ్, కొర్లపాటి బాబి, పళ్ళ తేజ,బోనగిరి భూషణ్, సూదాబత్తుల రమేష్, చాగంటి రాజేష్, పిల్లా విజయ్, కలిగినీడి రఘు, మేడిచర్ల రమేష్, ఆకుల రంగ, పళ్ళ నాని, పళ్ళ రాము, పేరాబత్తుల అజయ్, తడాల దత్తు, రంకిరెడ్డి రఘురాం, వక్కపట్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ద్వారా 127 మందికి ఉద్యోగాలు




**మామిడికుదురు , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** మామిడికుదురు దీప్తి కళాశాలలో మంగళవారం ఎపిఎస్ఎస్డిసి,వికాస్ సంస్థలు సంయుక్తంగా ఉద్యోగ మేళా నిర్వహించారు.ఈ జాబ్ మేళాలో 227 మంది విద్యార్థులు హాజరు కాగా 127 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. సెలక్ట్ అయిన విద్యార్థులు బెంగళూరు ,హైదరాబాద్,అమరావతిలో ఉద్యోగాలు చేయవలసి ఉంటుందని ఎపిఎస్ఎస్ డిసి డిఎస్ డిఓ డి.హరిశేషు,వికాస్ మేనేజర్ జి.రమేష్ తెలిపారు.దీప్తి విద్యా సంస్థల అధినేత డివివి సత్యనారాయణ పర్యవేక్షణ లో జరిగిన జాబ్ మేళా లో ప్రిన్సిపాల్ మోకా రంగారావు,ప్లేస్మెంట్ అధికారి జె.దుర్గా సురేష్ పాల్గొన్నారు.

# జనసేనాని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి : ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** జనసేనాని,ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి జన సైనికుడు పని చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను అంబాజీపేట మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెం లో నిర్మించిన జెండా స్థూపం వద్ద పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కట్ చేసి, జనసేన నాయకుడు సుంకర బాలాజీ సమకూర్చిన నూతన వస్త్రాలను పంచాయతీ శానిటరీ సిబ్బందికి పంపిణీ చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు లో 25 మంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు జనసేన నాయకుడు కొర్లపాటి రాజగోపాల్ (గోపి) సమకూర్చిన యూనిఫామ్ లను పంపిణీ చేశారు. స్థానిక లీజర్ మెమోరియల్ ఆస్పత్రిలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, అంబాజీపేట సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబులు సమకూర్చిన పండ్లు, పాలు, బ్రెడ్ లను బాలింతలు, గర్భిణీలు, రోగులకు పంపిణీ చేశారు.స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో డొక్కా సీతమ్మ ఒకరోజు అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు.మాచవరం గ్రామానికి చెందిన పద్మాజీ టవర్స్ అధినేత మైపాల తాతాజీ సమకూర్చిన భోజనాలను బీదలకు, పేదలకు వడ్డించారు. ముక్కామలలో నూతనంగా నిర్మించిన జండా స్తూపాన్ని ఆవిష్కరించారు. వక్కలంకలో పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఇరుసుమండలో టిడిపి నాయకుడు చిన్నం బాల విజయారావు సమకూర్చిన నూతన దుస్తులను పేదలకు పంపిణీ చేశారు. పుల్లేటికుర్రు, మొసలపల్లి, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం,కె. పెదపూడి, చిరతపూడి, ఇసుకపూడి,మాచవరం, నందంపూడి, తొండవరం,వాకల గరువు గ్రామాలలో జనసేన పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, సర్పంచులు నాగాబత్తుల శాంతకుమారి, పేరాబత్తుల దొరబాబు,మద్దింశెట్టి దొరబాబు, ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు,జనసేన మండల శాఖ అధ్యక్షులు దొమ్మేటి సాయికృష్ణ, నాయకులు దానరి వెంకట సత్యనారాయణ,అరిగెల బలరామమూర్తి, గూడాల ఫణి, రవణం రాము,దొమ్మేటి శ్యామ్,సుంకర నాయుడు, చిటికెన నాని, అరిగెల నాని,కొప్పినీడి ఈశ్వరరావు, నాగాబత్తుల సుబ్బారావు, వంగా చిన్న, పళ్ళ రామ్మూర్తి, వక్కపట్ల సుబ్రమణ్యం, వక్కపట్ల ఆదిత్య,పేరాబత్తుల సుబ్బ రాజు, అరిగెల బుజ్జి, మట్టపర్తి సోమేశ్వరరావు, తోట బాబి తదితరులు పాల్గొన్నారు.

## వకుళమాత అన్నదాన భవన నిర్మాణపనులు వేగవంతం చెయ్యాలి

- డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు
- వెంకన్న ఒక్కరోజు ఆదాయం రూ.4.83లక్షలు



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త )** ఏడు వారల వెంకన్న గా ప్రసిద్ధిచెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో శోభిల్లింది. ఆలయ పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి.అర్చకులు భక్తిశ్రద్ధలతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీ లక్ష్మి ఐశ్వర్యహోమం, స్వామివారిఅష్టోత్తర శతనామావలి, నిత్య కళ్యాణం గోపూజ బాల భోగం నివేదన పవళింపు సేవ తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.వివిధ సేవలద్వారా స్వామివారి ఒక్క రోజు ఆదాయం రూ, 4,83,317ల ఆదాయంసమకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవనం నిర్మాణం పనులు అధికారులతో కలసి పరిశీలించి త్వరగా పనులు పూర్తిచెయ్యాలని ఆదేశించారు.

## మానవునికి జీవనాధారమైన పంట' కొబ్బరి' : డాక్టర్ అశోక్

- అంబాజీపేటలో ప్రపంచ కొబ్బరి దినోత్సవం

**అంబాజీపేట,సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త )** మానవునికి జీవనాధారమైన పంట కొబ్బరి అని,మానవుని అవసరాలన్నిటికీ ఉపయుక్తంగా ఉండే కొబ్బరి చెట్టును పూజించడం ప్రతి ఒక్కరి ధర్మమని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం ఇన్చార్జి అధిపతి డాక్టర్ పి. అశోక్ అన్నారు.ప్రపంచ కొబ్బరి దినోత్సవం సందర్భంగా స్థానిక పరిశోధన కేంద్రంలో వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న కొబ్బరి రైతులు అధనపు ఆదాయం పొందేందుకు కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలన్నారు.తెల్లదోమ నివారణకు అవసరమయ్యే బదనికలను స్థానిక పరిశోధన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, వాటిని కొబ్బరి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెల్లదోమ నివారణకు రైతులంతా సామూహికంగా చర్యలు చేపడితే ఫలితాలు పొందవచ్చన్నారు.తొలుత కొబ్బరి దినోత్సవం సందర్భంగా డాక్టర్ అశోక్, శాస్త్రవేత్తలు, రైతులు కొబ్బరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ బి.నీరజ, డాక్టర్ వి.అనూష,డాక్టర్ ఎం.సంఘమిత్ర, బి. స్వర్ణలత, రైతు నాయకులు ముత్యాల జమ్మీలు, ఉప్పుగంటి భాస్కరరావు,పరిశోధన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమాలు అరికట్టేందుకే స్మార్ట్ రైస్ కార్డులు : రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు శివ

**శంఖవరం , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త )** ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాల అరికట్టేందుకే క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న ఈశ్వరుడు ( శివ) అన్నారు. మండలంలోని కత్తిపూడి లో ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డుల పంపిణీ శివ ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను తీసుకువచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్యూ ఆర్ ఆధారిత కార్డు వల్ల పౌరసరఫరాల వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులు ఇంటి వద్దకే వచ్చి కార్డులను అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు

# యువతకు పవన్ కళ్యాణ్ సాధన,రాజకీయ ప్రయాణం ఆదర్శం

## - రైల్వే డివిజనల్ అభివృద్ధి కమిటీ మెంబర్ గొర్లి నాగేశ్వరరావు



**ప్రత్తిపాడు ( రౌతులపూడి ) , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** ప్రత్తిపాడు నియోజకవర్గం లో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం కొంతంగి ,కొత్తూరు, యూ జె పురం గ్రామంలో జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సహాయం అందజేస్తూ, "పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు సామాజిక సేవకు కట్టుబడి ఉంటారని. ఆయన ఆలోచనలతో ప్రేరణ పొందుతూ మేము ప్రజాసేవను కొనసాగిస్తున్నాము" అని తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామం అంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు జెండాలు, బ్యానర్లు, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అభిమానులు మాట్లాడుతూ "మా నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఆయన పుట్టిన రోజు మాకు పండుగలా ఉంటుంది" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన, ఎన్డీఏ శ్రేణులు రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, చెట్ల నాటకం, పేద విద్యార్థుల కు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సాధన, రాజకీయ ప్రయాణం యువతకు ఆదర్శమని, ఆయన పుట్టిన రోజు సేవా కార్యక్రమాల ద్వారా గుర్తుండిపోవడం ఒక మంచి సంప్రదాయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరుపుల సాయి కిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# వాడపల్లి 'వెంకన్న సన్నిధిలో 300 మహిళా బృందం చే శ్రీమన్నారాయణీయం పారాయణం



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ నారాయణభట్టతిరికృత శ్రీమన్నారాయణీయం పారాయణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం,యానాం, రాజమండ్రి, కాకినాడ, నరసాపురం, తాడేపల్లిగూడెం, తుని పరిసర ప్రాంతాల నుంచిసుమారు 300మంది మహిళా భక్తులు శ్రీ మన్నారాయణీయం పారాయణ సత్సంగం వారి బృందం తరలివచ్చి వాడపల్లి క్షేత్రం ఆలయ ప్రాంగణంలో పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ నారాయనీమ్ అనేది బాగవతం యొక్క సారం, సంక్షిప్త రూపం, ఇందులో భగవంతుడు యొక్క రూపాలు, లీలలు సంక్షిప్తంగా పొందుపరిచారు. నారాయనీమ్ నేర్చుకొని పటించడం వల్ల ఆరోగ్యం ప్రసాదించడంలో గొప్ప ఔసదం, ఎన్నో దీర్ఘ కాలిక వ్యాధులు దూరమయ్యి, ఆదేవుని అనుగ్రహం పొందుతారని తెలిపారు.అనంతరం ఈ పారాయణ కార్యక్రమానికి సహకారం అందించిన దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుకు బృంద సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కె మాధురి నవీన్ , కె. భారతి, ఎమ్ సత్యవతి,పి అనుపమ,ఏ మీనా తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై కుట్రతోనే ఎస్సీ వర్గీకరణ

## - నేషనల్ ప్రెసిడెంట్ మాల మహానాడు అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్



**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 02 , ( ప్రభాతవార్త ) :** దళితులపై కుట్రతోనే ఎస్సీ వర్గీకరణ అని, దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు. అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.ఈ ఎస్సీ వర్గీకరణ ను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఆ బీజాన్ని దేశం మొత్తం మోడీ అమలు పరిచారన్నారు. వర్గీకరణ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని రత్నాకర్ ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు.ప్రజలు తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాలలో మన కులం ఉనికిని కోల్పోయాం, శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని రత్నాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు కొంకి వెంకట్రావు,నెల్లి నూరిబాబు,గుర్రాల రాంబాబు,యెనుముల సత్తిబాబు,చీకరిమిల్లి కిరణ్ కుమార్, కాశి వీర వెంకట సత్యనారాయణ, గుర్రాలు చిట్టిబాబు, నల్ల ప్రసాద్ బాబు, కుసుమ సునీల్ కుమార్,పోతుల సుందరం,తోట ప్రసాద్ తనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps